# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – III

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - I (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచనలు: **i)** కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **4 × 1 = 4**

**1.** నివాస ప్రాంతం అంటే ఏమిటి?

**2.** రాంపురంలోని వ్యవసాయేతర పనులను రాయండి.

**3.** కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**1972 – 73లో ఉపాధి**




ప్రశ్నలు: **a)** అల్ప ఉపాధి అంటే ఏమిటి?

**b)** ఏ రంగంలో ఉపాధి వాటా ఎక్కువగా ఉంది? ఎందుకు?

**4.** నదులు మానవాళికి ఎలా ఉపయోగపడుతున్నాయి?

### సెక్షన్ – II

సూచనలు: **i)** కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** స్థిరనివాసం ఏర్పాటు చేసుకోవడంతో మానవ జీవనశైలి ఎలా మారింది?

**6.** కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయల్లో) | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కార్మికులు | దున్నడం | విత్తడం | కలుపు తీయడం | నాట్లు వేయడం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

ప్రశ్నలు: a) ఒక పనికి ఆడవారి కంటే మగవారికి ఎక్కువ కూలీ ఎందుకు లభిస్తుంది?

b) ఆడవారు మాత్రమే చేస్తున్న పనులేవి?

7. భారతదేశ పటం గీసి, దానిలో దేశ రాజధానిని గుర్తించండి.

8. సేవారంగానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రశంసించండి.

9. కింది పిరమిడ్‌ను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (లక్షల్లో) (2010 సర్వే)**

ఆదాయం (రూపాయల్లో)




ప్రశ్నలు: a) 1.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాల సంఖ్య ఎంత?

b) ఏది కావాలన్నా కొనుక్కోగల, వినియోగించుకోగల స్థితి ఉన్న వర్గం ఏది?

## సెక్షన్ – III

సూచనలు: **i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలను వివరించండి.

(లేదా)

మనం ఆహారం ఎందుకు తీసుకోవాలి? మనం తినే ఆహారాన్ని ఏవిధంగా వర్గీకరిస్తారో ఉదాహరణలతో తెలపండి.

**11.** "వేర్వేరు వ్యక్తులకు రకరకాల అభివృద్ధి లక్ష్యాలు ఉండొచ్చు. ఒకరికి అభివృద్ధి అయ్యింది మరొకరికి అభివృద్ధి కాకపోవచ్చు. అది మరొకరికి విధ్వంసం కూడా కావచ్చు.

పై పేరా చదివి కింది ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

ప్రశ్న: కుడంకుళం అణువిద్యుత్ కేంద్ర స్థాపన వల్ల ఎవరు అభివృద్ధి చెందుతారు? నష్టం ఎవరికి? - వ్యాఖ్యానించండి.

**(లేదా)**

కుటుంబాలు వలస వెళ్లినప్పుడు తల్లిదండ్రులతోపాటు వెళ్లే చిన్న పిల్లలకు శిశు సంరక్షణ కేంద్రాలు ఉండవు. పెద్దపిల్లలు కొత్త ప్రదేశంలో చదువుకొనసాగించే వీలు ఉండదు. వారు స్వగ్రామాలకు తిరిగి వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలలు కూడా వారిని తిరిగి చేర్చుకోవు. చివరికి వారు బడికి వెళ్లడం మానేస్తారు.

పైన తెలిపిన విషయాలతో మీరు ఏకీభవిస్తారా? మీ అభిప్రాయాలను తెలపండి.

**12.** లింగ నిష్పత్తి చాలా ఎక్కువ, లేదా చాలా తక్కువ ఉంటే సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి.

**(లేదా)**

ప్రపంచీకరణ భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. ఇప్పటి నుంచి ఇరవై ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించండి. మీ ఊహలకు కారణాలు పేర్కొనండి.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**13.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

(a) 1. భారతదేశానికి దక్షిణానున్న జలసంధి

2. భారతదేశ గొప్ప ఎడారి

3. బంగ్లాదేశ్‌కు ఉత్తరానున్న రాష్ట్రం

4. నీలగిరి పర్వతాలు, పశ్చిమ కనుమలు కలిసే ప్రదేశం

జ:




1. భారతదేశానికి దక్షిణానున్న జలసంధి – పాక్ జలసంధి

2. భారతదేశ గొప్ప ఎడారి – థార్ ఎడారి

3. బంగ్లాదేశ్‌కు ఉత్తరానున్న రాష్ట్రం – మేఘాలయ

4. నీలగిరి పర్వతాలు, పశ్చిమ కనుమలు కలిసే ప్రదేశం – గూడలూరు

(లేదా)

(b) 1. నర్మదా నదికి వాయవ్యంలో ఉన్న పీఠభూమి

2. కేరళ రాష్ట్రానికి పశ్చిమాన ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం

3. చండీగఢ్ రాజధానిగా ఉన్న, పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రం

4. భారతదేశ ప్రామాణిక రేఖాంశం




1. నర్మదా నదికి వాయవ్యంలో ఉన్న పీఠభూమి – మాళ్వాపీఠభూమి

2. కేరళ రాష్ట్రానికి పశ్చిమాన ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం – లక్షద్వీప దీవులు

3. చండీగఢ్ రాజధానిగా ఉన్న, పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రం – పంజాబ్

4. భారతదేశ ప్రామాణిక రేఖాంశం – $82\frac{1}{2}$ తూర్పు రేఖాంశం

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన:** సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** నిమ్న హిమాలయ శ్రేణిలోని వేసవి విడిది ప్రాంతం

A) ఊటీ B) కొడైకెనాల్ C) సిమ్లా D) అన్నీ

**15.** ప్రగతి పట్ల ప్రజల్లో భావన ఎలా ఉంటుంది?

A) అందరికీ ఒకే భావన ఉంటుంది.
B) అందరి కోర్కెలు ఒకేరకంగా ఉంటాయి.
C) ప్రతిఒక్కరి కోరికలు వేర్వేరుగా ఉంటాయి.
D) ఏదీకాదు

**16.** కిందివాటిలో అవ్యవస్థీకృత రంగానికి చెందింది-

A) బ్యాంకులు B) ప్రభుత్వ పాఠశాలలు C) చిన్నరైతు వ్యవసాయం D) రైల్వేలు

**17.** క్లైమోగ్రాఫ్ కిందివాటిలో దేన్ని సూచిస్తుంది?

A) అక్షాంశాలు
B) రేఖాంశాలు
C) ప్రదేశం ఎత్తు
D) ఉష్ణోగ్రత, వర్షపాతాల్లో ఉండే వ్యత్యాసం

★ **కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన 18, 19 ప్రశ్నలకు జవాబులను బ్రాకెట్‌లో ఉంచండి.**

**సంప్రదాయ భారతీయ కాలాలు**

| రుతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లిష్ నెలలు (సూర్యమాన సంవత్సరం) |
|---|---|---|
| వసంతం | చైత్రం - వైశాఖం | మార్చి - ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠ - ఆషాఢం | మే - జూన్ |
| వర్ష | శ్రావణం - భాద్రపదం | జులై - ఆగస్టు |
| శరత్ | ఆశ్వయుజం - కార్తీకం | సెప్టెంబరు - అక్టోబరు |
| హేమంతం | మార్గశిరం - పుష్యం | నవంబరు - డిసెంబరు |
| శిశిరం | మాఘం - ఫాల్గుణం | జనవరి - ఫిబ్రవరి |

**18.** ఆశ్వయుజం, కార్తీక మాసాల్లో వచ్చే రుతువు

A) శరత్ B) వర్ష C) హేమంత D) వసంత

**19.** సరైంది గుర్తించండి.

1. ఉత్తర, మధ్య భారతదేశ ప్రజలు అనుభవించే సాధారణ శీతోష్ణస్థితుల ఆధారంగా రుతువుల విభజన జరిగింది.
2. ఉత్తర భారతదేశానికి, దక్షిణ భారతదేశానికి ఈ రుతువుల విభజనలో కొంత తేడా ఉంది.

A) 1 సరైంది B) 1, 2 సరైనవి C) 2 సరైంది D) రెండూ సరైనవి కావు

**20.** కృష్ణా, గోదావరి నదులు తూర్పునకు ప్రవహించడానికి కారణమేంటి?

A) పశ్చిమ కనుమల్లో పుట్టడం
B) తూర్పున బంగాళాఖాతం ఉండటం
C) దక్కన్ పీఠభూమి తూర్పునకు వాలి ఉండటం
D) ఏదీకాదు

**21.** కిందివాటిలో ఏ రంగాన్ని అందరూ కోరుకుంటారు?

A) వ్యవస్థీకృత రంగం　B) అవ్యవస్థీకృత రంగం

C) వ్యవసాయ రంగం　D) ఏదీకాదు

**22.** జతపరచండి.

1. కొంకణ్ తీరం　a) ఒడిశా

2. మలబార్ తీరం　b) కేరళ

3. ఉత్కల్ తీరం　c) ఆంధ్రప్రదేశ్

4. సర్కార్ తీరం　d) మహారాష్ట్ర, గోవా

A) 1-a, 2-b, 3-c, 4-d　B) 1-d, 2-b, 3-a, 4-c

C) 1-d, 2-c, 3-b, 4-a　D) 1-c, 2-a, 3-b, 4-d

**23.** ప్రజలు తక్కువ కేలరీలు ఆహారం తీసుకోవడానికి ముఖ్యకారణం

A) పేదరికం, నిరుద్యోగం　B) కొనుగోలుశక్తి తక్కువగా ఉండటం

C) సరిపడా ఆదాయం లేకపోవడం　D) ఇవన్నీ

**24.** ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమ లక్ష్యం-

A) భూసంరక్షణ　B) నదీ సంరక్షణ　C) అటవీ సంరక్షణ　D) అన్నీ

**25.** సింధునది ఉపనది కానిది-

A) సోన్　B) జీలం　C) సట్లెజ్　D) బియాస్

**26.** కిందివాటిలో తప్పుగా ఉన్నది గుర్తించండి.

A) ఆహార భద్రతాచట్టం – 2012　B) మొదటి సంపూర్ణ జనగణన – 1881

C) వలసల చట్టం – 1983　D) ఐలా పెను తుపాను – 2009

**27.** అంతర్జాతీయ సంస్థ ఐ.పి.సి.సి. దేనికి సంబంధించింది?

A) పోలీస్　B) శీతోష్ణస్థితి మార్పులు

C) వ్యవసాయాభివృద్ధి　D) తీరప్రాంతాల అభివృద్ధి

**28.** కిందివాటిలో సరైంది గుర్తించండి.

A) ఖరీఫ్ పంట - వరి　B) రబీకాలపు పంట - గోధుమ

C) వేసవి పంట - గోధుమ　D) A, B

**29.** మామిడి పండ్లకు ఉపయోగపడే జల్లులు

A) అక్టోబరు జల్లులు　B) పశ్చిమ జల్లులు　C) తొలకరి జల్లులు　D) చివరి జల్లులు

**30.** కిందివారిలో ఎన్నేళ్లలోపు వారిని శ్రామిక జనాభా అంటారు?

A) 15 - 59　B) 14 - 60　C) 15 - 60　D) 20 - 60

**31.** ప్రజలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం ఏ చర్యలు చేపట్టింది?

A) రేషను దుకాణాల ఏర్పాటు　B) మధ్యాహ్న భోజన పథకం

C) అంగన్‌వాడి కేంద్రాల ఏర్పాటు　D) అన్నీ

**32.** వలసలు ప్రధానంగా జరిగే ప్రాంతాలు

A) పట్టణాల నుంచి గ్రామాలకు
B) గ్రామాల నుంచి పట్టణాలకు
C) గ్రామాల నుంచి గ్రామాలకు
D) పట్టణాల నుంచి పట్టణాలకు

**33.** బరువు సూచిక (బి.ఎం.ఐ.) దేనికి సంబంధించింది?

A) ఎత్తు కొలవడం
B) పాలు కొలవడం
C) పోషకాహార స్థాయిని కొలవడం
D) బియ్యాన్ని తూయడం

## పార్టు – B

### జవాబులు

14-C; 15-C; 16-C; 17-D; 18-A; 19-B; 20-C; 21-A; 22-B; 23-D; 24-C; 25-A; 26-A; 27-B; 28-D; 29-C; 30-A; 31-D; 32-B; 33-C.

www.eenadupratibha.net
www.eenadupratibha.net